క్లుప్తంగా

నాణ్యమైన భోజనం వడ్డించాలి

కెరమెరి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఎంపీవో సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండలంలోని బారేమోడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. బోర్డుపై రాసి ఉన్న అక్షరాలను విద్యార్థులతో చదివించారు. తెలుగుతో పాటు ఆంగ్లంలోనూ విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండీఎంను పరిశీలించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి ధర్మయ్య ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

దహెగాం: మండలంలోని ఇట్యాల గ్రామం అంగన్‌వాడీ -1 కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవి ఆధ్వర్యంలో కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, తల్లులు పాల్గొన్నారు.

బాధితులకు పోలీసుల చేయూత

తిర్యాణి: మండలంలోని పంగిడిమాదర పంచాయతీ పరిధిలోని సల్పాలగూడ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు పోలీసులు నిత్యావసర సరుకులు, వస్తువులు అందజేశారు. ఎస్సై రమేశ్ మాట్లాడుతూ పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు బాధితులకు చేయూతనందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగు తదితరులు ఉన్నారు.

మాలి కులస్తుల సంబరాలు

బెజ్జూర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో శుక్రవారం తోటమాలి కులస్తులు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీల్లో ఉన్న తోటమాలి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసిన నేపథ్యంలో గ్రామాల్లో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. తోటమాలి సంఘం మండల అధ్యక్షుడు ఆడె అశోక్, బెజ్జూర్ సర్పంచ్ కొ్రంగి శారద భీంరావ్, సురేష్, మహేష్, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: మండల కేంద్రంలోని డబ్బా క్రాస్‌రోడ్డు వద్ద మాలి సంఘం మండల అధ్యక్షుడు నికోడె బాబురావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మాలి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని అసెంబ్లీలో సీఎం తీర్మానం చేయడంతో సంబరాలు జరుపుకున్నారు.

గిరి బజార్ ప్రారంభం

కాగజ్‌నగర్‌టౌన్: గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం కన్స్యూమర్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన గిరి సూపర్ బజార్‌ను శుక్రవారం డివిజనల్ మేనేజర్ కె.రామానంద ప్రారంభించారు. పట్టణ వాసులు ఈ సూపర్ బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్పీఎం జనరల్ మేనేజర్ గిరి, భోజనాయక్, సదాశివ్ పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతాం

కాగజ్‌నగర్‌రూరల్: ఏజెన్సీ భూముల అక్రమాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల 13న కాగజ్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి అర్షద్ హుస్సేన్ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేసి విక్రయాలు జరుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి గణపతి, నియోజకవర్గ అధ్యక్షుడు రాంప్రసాద్, నాయకులు ముక్తార్, శ్రీనివాస్, గౌతం పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే చర్యలు

పెంచికల్‌పేట్: బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ సరిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బాలల సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాలికలపై హింస, ఫోక్సో చట్టాలపై గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్సై విజయ్‌కుమార్, బాలల సంరక్షణ విభాగం అధికారులు శ్రీమతి, లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్, సర్పంచ్‌లు కావ్య, చంద్రమౌళి, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' తనిఖీ

చింతలమానెపల్లి: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా భూరెపల్లి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని క్వాలిటీ కంట్రోల్ అధికారి రాధిక తనిఖీ చేశారు. మండలంలో నాలుగు క్యాంపులు నిర్వహిస్తుండగా, 497 మందిని పరీక్షించి, 73 రీడింగ్ గ్లాసులు పంపిణీ చేశామని, 84 గ్లాసులకు ఆర్డర్ ఇచ్చామన్నారు. 152 కేసులను రిఫర్ చేసినట్లు తెలిపారు.

'కంది'న రైతు ఆశలు!

- జిల్లాలో 36,745 ఎకరాల్లో సాగు
- భారీ వర్షాలకు తగ్గిన దిగుబడి
- చీడపీడలతో నాపగా మారిన గింజలు



కంది పంట పడుతున్న రైతులు

కౌటాల: జిల్లాలో కంది పంట సాగు చేసిన రైతులు రంది పడుతున్నారు. భారీ వర్షాలు, పొగ మంచు వంటి కారణాలతో పంట దిగుబడి గణనీయంగా పడిపోయింది. కంది సాగు చేస్తే ప్రతి యేటా నష్టాలే వస్తున్నా ఎన్నో వ్యయప్రయాసల కోర్చి రైతులు ఈసారి కూడా పెద్ద ఎత్తున సాగు చేశారు. అయితే కంది పంట వేసిన రైతుల కంట కన్నీరే మిగిలింది. ఎకరానికి ఆరు క్వింటాళ్లకు తగ్గకుండా దిగుబడి వచ్చే పంట ఈసారి రెండు క్వింటాళ్లకు మించలేదు. మరోవైపు కందికి ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధర కల్పించకుండా, కంటితుడుపు చర్యగా ధర ప్రకటించడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో ఈసారి 36,745 ఎకరాల్లో కంది పంట సాగు చేశారు.

మద్దతు ధర తక్కువే..

జిల్లాలోని రైతులు ఇటీవల కంది కోతలు పూర్తి చేసి ప్రస్తుతం పంట నూర్పిడి చేస్తున్నారు. ఓ వైపు ప్రతికూల వాతావరణ పరిస్థితులతో దిగుబడి గణనీయంగా తగ్గింది. ఈసారి ప్రభుత్వం కంటితడుపు చర్యగా కంది పంటకు రూ.6వేల వరకు మద్దతు ధర ప్రకటించింది. జిల్లాలోని పలు మండలాల్లో సరైన మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో పంటను దళారులు నిర్ణయించే ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు.

పెట్టుబడి సరే.. దిగుబడేది?

గతంలో కంది క్వింటాలుకు గరిష్టంగా రూ.10వేల వరకు ధర పలకడంతో రెండేళ్లుగా కంది సాగు విస్తీర్ణం పెరుగుతోంది. ప్రభుత్వం పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం పెంచేందుకు వానాకాలం ప్రారంభంలో సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేసింది. అధికారులు ఆశించిన స్థాయిలో రైతులు పంటను సాగు చేసినా ఖరీఫ్‌లో భారీ వర్షాలు కురవడంతో కంది మొక్కలకు ఎండు తెగులు సోకి ఎండిపోయాయి. అలాగే పూత, కాత, దశలో వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల చీడపీడలు ఆశించాయి. అలాగే అకాల వర్షాలు కురవడంతో రైతులకు చివరకు నిరాశే మిగిలింది. ఒక్కో ఎకరానికి కేవలం రెండు క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు వాపోతున్నారు. కంది పంట సాగుకు ఎకరాకు రూ.10వేల నుంచి రూ.12వేల వరకు ఖర్చవుతుందని రైతులు పేర్కొంటున్నారు. అలాగే ఒక ఎకరం కంది కోయడానికి, విత్తనాలు పట్టించడానికి రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకు కూలీల ఖర్చు వస్తోందని ఆవేదన చెందుతున్నారు. పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గడంతో ఒక్క రూపాయి కూడా రైతుల ఇంట్లోకి వచ్చే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం కంది పంటకు రూ. 10 వేలు మద్దతు ధర కల్పించాలని కోరుతున్నారు.

నష్టాలే మిగులుతున్నాయి

కంది పంట సాగు చేసిన ప్రతీసారి నష్టాలే మిగులుతున్నాయి. నేను నాలుగు ఎకరాల్లో కంది పంట సాగు చేశాను. పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాలేదు. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. ప్రభుత్వం రూ.10 వేల మద్దతు ధర కల్పించాలి.

- రవి, రైతు, తలోడి

ఇసుక దందా.. ఆపే దమ్ముందా!



పెద్దవాగు నుంచి ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్న అక్రమార్కులు

- మండలంలో జోరుగా ఇసుక తరలింపు
- పట్టించుకోని అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్: మండలంలో ప్రజాప్రతినిధుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఇసుకకు భారీ డిమాండ్ ఉన్న నేపథ్యంలో అక్రమార్కులు ఇసుక దందాకు పాల్పడుతున్నారు. పగటిపూట వాగులోని ఇసుకను మండలంలోని ఏదో ఒక చోట డంపింగ్ చేసి రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

ప్రమాదకరంగా మారుతున్న వాగులు..

వాగుల్లో ఇసుక లోతుగా తవ్వడంతో వాగులు ప్రమాదకరంగా మారుతున్నాయి. అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండల వాసులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్నా అధికారులు పట్టుకునే ధైర్యం చేయడం లేదు. జిల్లా కేంద్రంతో పాటు మండలం పరిధిలో చేపడుతున్న ఇళ్ల కట్టడాలు, సిమెంట్‌తో తయారు చేసే ఇటుక, పైపులు, రింగులు, కుండీలు, పోల్స్, వాల్ ప్లేట్‌ల పరిశ్రమలకు అనుమతులు లేకున్నా ఇసుక తరలిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పెద్దవాగు, చిలాటిగూడ, గుండి, చిర్రకుంట, కొత్త రాహపల్లి వాగుల నుంచి రోజుకు వందల ట్రాక్టర్లు ఇసుక తీసుకెళ్తున్నారు. ట్రాక్టర్ ఇసుకకు మండలంలోని దూరాన్ని బట్టి రూ.1500 నుంచి రూ.2500 వరకు తీసుకుంటున్నారు. ఇతర ప్రాంతాలకు దురాన్ని బట్టి రూ.4500 వరకు వసూలు చేస్తున్నారు. కొంత మంది ప్రభుత్వ కార్యాలయాలు, ,గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల పేరు చెప్పి అక్రమ రవాణా చేస్తున్నారు.

జోరుగా ఇసుక దందా..

ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు వాగుల్లో ఇసుక భారీస్థాయిలో ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. దీనికి తోడు ఇంటి నిర్మాణాలకు కూడ మంచి ముహూర్తాలు ఉండటంతో ఇసుకకు డిమాండ్ పెరిగింది. అన్ని మండలాల్లో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఇసుక కొరతను అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఆసిఫాబాద్ మండల పరిధిలో గుండి, గుడెన్ ఘట్, చిలాటిగూడ, జిల్లా కేంద్రంలోని పెద్దవాగు, చోర్‌పల్లి, రెబ్బెన మండలంలోని గంగపూర్, కాగజ్‌నగర్ మండలంలోని రాస్‌పెల్లి వాగుల్లో ఇసుక దందా జోరుగా కొనసాగుతోంది.

ట్రాక్టర్ సీజ్ చేస్తాం

వాగుల్లోని ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తే ట్రాక్టర్‌ను సీజ్ చేస్తాం. ఇసుక తరలింపునకు తప్పకుండా అనుమతులు తీసుకోవాలి. అక్రమ దందాను అడ్డుకునేలా చర్యలు తీసుకుంటాం.

- రామ్మోహన్ రావు, తహసీల్దార్

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి



మొక్కలకు నీరు పోస్తున్న ఎంపీపీ మోతిరాం

కెరమెరి: నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని ఎంపీపీ పెందోర్ మోతిరాం అన్నారు. శుక్రవారం మండలంలోని సాకడ, మోడి గ్రామ పంచాయతీలోని ఎవెన్యూ ప్లాంటేషన్‌ను ఆయన పరిశీలించారు. వేసవి కాలం సమీపిస్తున్నందున మొక్కలకు నీరు పోసి కాపాడుకోవాలన్నారు. మూగజీవుల బారి నుంచి మొక్కలను రక్షించాలంటే మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీవో సుదర్శన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు అవినాశ్, ధర్మయ్య తదితరులు ఉన్నారు.

నీటి ఎద్దడి నివారిస్తాం

కెరమెరి: వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ పెందోర్ మోతిరాం అన్నారు. శుక్రవారం మండలంలోని లేండిగూడ గ్రామంలో బోరు వేయగా ఆయన పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీటీసీ సకారాం, సర్పంచ్ పరమేశ్వర్, వార్డు సభ్యులు ఉన్నారు.

జిల్లా పోలీస్ అధికారుల నంబర్లు మార్పు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్‌ల పరిధిలోని పోలీస్ అధికారుల అధికారిక ఫోన్ నంబర్లలో మార్పులు చేస్తున్నట్లు ఎస్పీ సురేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

అధికారి	ఫోన్ నంబర్
ఎస్పీ	8712670500
అదనపు ఎస్పీ (అడ్మిన్)	8712670501
అదనపు ఎస్పీ (ఏఆర్)	8712670502
ఆసిఫాబాద్ డీఎస్పీ	87126 70503
కాగజ్‌నగర్ డీఎస్పీ	8712670504
డీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్	87126 70505
ఇన్‌స్పెక్టర్ ఆసిఫాబాద్ టౌన్	87126 70506
ఇన్‌స్పెక్టర్ కాగజ్‌నగర్ టౌన్	87126 70507
సీఐ కాగజ్‌నగర్ రూరల్	87126 70508
వాంకిడి సీఐ	87126 70509
రెబ్బెన సీఐ	87126 70510
జైనూర్ సీఐ	87126 70511
కౌటాల సీఐ	87126 70512
డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్	87126 70513
సీసీఎస్ ఇన్‌స్పెక్టర్	87126 70514
ఐటీకోర్ ఇన్‌చార్జి	87126 70515
ఆర్‌ఐ అడ్మిన్	87126 70516
ఆర్‌ఐ ఎంటీవో	87126 70517
ఆర్‌ఐ స్పెషల్‌పార్టీ	87126 70518
ఆర్‌ఐ హోంగార్డ్ యూనిట్	87126 70519
ఇన్‌చార్జి కమ్యూనికేషన్	87126 70520
సీసీటుఎస్పీ	87126 70521
సీసీటుఅడిషనల్ ఎస్పీ	87126 70522
పీఆర్‌వో	87126 70523
డీపీవో ఏవో	87126 70524

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సంతోష్

రెబ్బెన: మహా శివరాత్రిని పురస్కరించుకుని నంబాల శివాలయంలో నిర్వహించనున్న జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ అన్నారు. శుక్రవారం ఆలయ కమిటీతో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తాగునీరు, క్యూలైన్ల భక్తుల కోసం టెంట్లు తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత..

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, పూలాజీ బాబా కుమారుడు వామన్‌లు అన్నారు. మండలంలోని పుంజుమేరగూడలో పూలాజీ బాబా ధ్యానకేంద్రం వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ అహల్యాదేవి, ఎంపీటీసీ మధునయ్య, బీఆర్ఎస్ నాయకులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై

రెబ్బెన: మహాశివరాత్రి పురస్కరించుకుని నిర్వహించనున్న జాతర సందర్భంగా నంబాల ప్రసన్న పరమేశ్వర కల్పిస్తున్న సౌకర్యాలను శుక్రవారం ఎస్సై భూమేశ్ పరిశీలించారు. జాతరకు హాజరయ్యే భక్తుల సంఖ్య, జాతరలో నిర్వహించే కార్యక్రమాల వివరాలను ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్న సోమశేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ మహేష్‌గౌడ్, ఉప సర్పంచ్ అశోక్, సభ్యులు కూషన్న, రాజన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

కౌటాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు సిర్పూర్(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి అన్నారు. కౌటాల జూనియర్ కళాశాలలో కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, సర్పంచులు మౌనిశ్, సోమయ్య, ఎంపీటీసీ మనీష్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గట్టయ్య, బాపు, రవీందర్‌గౌడ్, శ్రీనివాస్, ఆగయ్య, సంతోష్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ కమలాకర్ శుక్రవారం తెలిపారు. నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తామన్నారు.

రెబ్బెన: మండల కేంద్రంలోని రెబ్బెన సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఇమ్రాన్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని రెబ్బెన, గోలేటి, పులికుంట, ఇందిరానగర్ ప్రాంతాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా

కాగజ్‌నగర్‌రూరల్: అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఎంఆర్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు, భీమవరం జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పంబాల సతీశ్‌లు మాట్లాడుతూ మతోన్మాది హైదరాబాద్ నివాసి అమరప్రసాద్ అంబేద్కర్‌ను అవమానించాడాన్ని ఖండించారు. రాష్ట్రంలోని అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, బేడబుడగ జంగాల జిల్లా కార్యదర్శి బన్న మూర్తి, దివ్యాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కంబాల రమేశ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎం.సుభాష్, వెంకటనర్సయ్య, పత్తి మల్లేశ్, సాయికుమార్, సాయి శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రతాప్, రాజ్‌కుమార్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీకి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని చారిగాంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సటారి స్వాతి పోశెట్టి, ఎంపీటీసీ తారాబాయి, గ్రామ కార్యదర్శి రమాదేవి పాల్గొన్నారు.

యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలి



వినతిపత్రం అందజేస్తున్న క్లర్కులు

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న క్లరికల్ సిబ్బందికి కౌన్సెలింగ్ నిర్వహించేలా యాజమాన్యంపై కార్మిక సంఘాల నాయకులు ఒత్తిడి తీసుకురావాలని క్లరికల్ సిబ్బంది కోరారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్‌రావు, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతితో పాటు హెచ్ఎంఎస్ యూనియన్ల నాయకులను కలిసి తమకు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమాల్లో క్లర్కులు సత్యనారాయణ, సురేష్‌రెడ్డి, విష్ణు, సీతారాం, రాజేందర్, రవికుమార్, శ్రీనివాస్, వెంకటేశం, రాజ్‌కిరణ్, సందీప్‌కుమార్, శ్రీనివాస్, అబ్దుల్‌బాబా, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈలో గురుకుల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు 14మంది జేఈఈలో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. మంచి ర్యాంక్ సాధించిన విద్యార్థులను శుక్రవారం కళాశాలలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్మీయట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంశీ(89.22), దీక్షిత్ (71.04), ఆశిష్ (70.74), వంశీకృష్ణ (55.51), దేవరాజ్ (51.42), పవన్ కల్యాణ్(45), సునీల్ (43) ఉత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉపేందర్, మహేష్, నరసింహ తదితరులు ఉన్నారు.

శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రెబ్బెన: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత శిక్షణలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వశక్తితో ఎదగాలని సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు స్వరూపారాణి అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. శిక్షణ కేంద్రంలో మహిళలు, యువతులు కుట్టిన దుస్తులను పరిశీలించారు. లలితా గుప్తా, పద్మస్వామి, శిక్షకులు రూప, లక్ష్మి పాల్గొన్నారు.

వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

కాగజ్‌నగర్‌టౌన్: ఆదివాసీల వల్ల అటవీ నాశనం అయిందని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని టీఏజీఎస్ జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలో వారు మాట్లాడారు. సాగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడవులను బీఆర్ఎస్ పార్టీ నాయకులే నాశనం చేస్తున్నారని ఆరోపించారు.

వివరాలు యూడైస్‌లో పొందుపర్చాలి

వాంకిడి: పాఠశాలలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యూ డైస్‌లో పొందుపర్చాలని ఎంఈవో మనుకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు యూ డైస్‌పై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు సమయపాలన పాటించేలా చూడాలని సూచించారు.